
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

కుమరం భీం
జిల్లా వార్తలు
8
బుధవారం 10 జూలై 2024



చినుకు లెక్కల్లో తేడాలు

- వర్షపాతం నమోదులో లోపించిన శాస్త్రీయత
- అరకొరగా ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు
- బీమాపై ప్రభావం చూపుతున్న నివేదికలు
- పరిహారం అందక నష్టపోతున్న రైతులు

వర్షపాతాన్ని అంచనా వేయడంలో వర్షం నమోదు ప్రక్రియ కీలకం. కరువును అంచనా వేయడం, అతివృష్టి, అనావృష్టి తీవ్రతను తెలియజేసేందుకు రోజు వారి నమోదు ప్రక్రియలే ప్రధానం. ఏ మాత్రం తప్పు చేసినా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే సాయంలో కోత పడే అవకాశం ఉంది. ఆయా మండలాలలో వర్షపాతం నమోదు కోసం కాలం చెల్లిన రేయిన్ గేజ్‌ల పైనే అధికారులు ఆధార పడుతున్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 9: వర్షపు చినుకు లెక్కల్లో శాస్త్రీయత కొరవడుతోంది. పురాతన పద్ధతుల్లోనే వర్షపాతాన్ని లెక్క కట్టం వల్ల నివేదికలు తప్పుల తడకగా మారి తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. యేటా కురుస్తున్న వర్షపాతం ఆధారంగానే కరువు అంచనా, వ్యవసాయ ప్రణాళికలు, పంట బీమా చెల్లింపులు జరుగుతాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న వర్షపాతం నమోదులో ఇప్పటికీ ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి రాకపోవడంతో అధికారుల అంచనాలు తారుమారవుతున్నాయి.

జిల్లాలోని అన్ని మండలాల్లో తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రేయిన్ గేజ్‌ల ద్వారా వర్షపాతం నమోదు చేస్తున్నప్పటికీ పెద్దగా సత్ఫలితాలు ఇవ్వడం లేదనే చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 15 మండలాలు ఉండగా కేవలం 12 మండలాల్లోనే రేయిన్ గేజ్‌లు ఉన్నాయి. వీటి నిర్వహణను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ(టీఎస్‌డీపీఎస్) చూస్తున్నది. రెయిన్‌గేజ్ అనేది ఒక చిన్నపాటి పరికరం. ఓ చిన్నపాటి గాజు సీసా, దాని లోపలికి ఉండే ఓ గాజు గరాటు, దానిపై ఉండే మిల్లీమీటర్, సెంటీ మీటర్ల కొలతల ద్వారా లెక్కలు తీస్తారు. వీటిని నిర్దిష్ట ప్రదేశాల్లో, నిర్ణీత ఎత్తులో ఏర్పాటు చేస్తారు. వాన కురిసినప్పుడు పైన ఉన్న గరాటు ద్వారా గాజు సీసాలోకి నీళ్లు చేరుతాయి. ఆ నీళ్లు ఎంత ఎత్తున చేరితే అన్ని సెంటీమీటర్లు, మిల్లీమీటర్ల వర్షం కురిసిందని అధికారులు ధ్రువీకరిస్తారు.

మండల కేంద్రాలకే పరిమితం..

జిల్లాలో ఒక్కో మండలం సుమారు 20 నుంచి 30 కిలో మీటర్ల విస్తీర్ణం కలిగి ఉంది. కేవలం మండల కేంద్రాలలోనే వర్షపాత సూచికలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో కురిసిన వర్షం లెక్కలోకి రావడం లేదు. అలాగే వీటి నిర్వహణ లెక్కింపు బాధ్యత మండల గణాంక అధికారులకు అప్పగించారు. కొన్ని మండలాలకు అధికారులు అందుబాటులో లేకపోవడం తహసీల్దార్ కార్యాలయాల్లోనే పని చేసే కింది స్థాయి సిబ్బందే వర్షపాతాన్ని లెక్క కడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల లెక్కలతోనే ఉన్నత స్థాయి అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారు.


ఆసిఫాబాద్‌లో ఏర్పాటు చేసిన రేయిన్ గేజ్

కరువు అంచనాల్లో ఇబ్బందులు..

ఇప్పటి వరకు అనుసరిస్తున్న విధానం ప్రకారం కనీసం 15 రోజుల పాటు మధ్యలో వర్షం లేకుంటే ఈ ప్రాంతంలో కరువు ప్రభావం ఉన్నట్లుగా అధికారులు పరిగణిస్తారు. అంటే 25 మిల్లీ మీటర్ల పైన కురిసిన వర్ష పాతాన్ని ఒక రోజుగా గుర్తిస్తారు. ఇంతగా ప్రాధాన్యం గల వర్షపాతం నమోదులో అధికారుల నిర్లక్ష్యంపైన ఆందోళన వ్యక్తమవుతోంది. అసలు వర్షపాతం అంచనాలే తలకిందులుగా ఉన్నాయి. దీంతో కరువు ప్రాంతాల ఎంపిక ప్రక్రియ కూడా అశాస్త్రీయంగా ఉండడం వల్ల ప్రభుత్వ సాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

పంట నష్టం కోల్పోతున్న రైతులు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాల్లో ప్రీమియం చెల్లిస్తున్న రైతులకు ఈ నివేదిక ఆధారంగానే పంట నష్టాన్ని అందించే అవకాశం ఉంటుంది. పలు కంపెనీలు వాతావరణ స్టేషన్ల నమోదు ఆధారంగానే బీమా చెల్లిస్తున్నాయి. కాగా రైతులకు సరైన న్యాయం జరిగి, సరైన వర్షపాతం నమోదు కావాలంటే సబ్ స్టేషన్లలో మార్పు చేయాల్సిన అవసరం ఉంది. పాత వాటి స్థానంలో ఆటోమేటిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలి. వీటిల్లో చిప్ ఏర్పాటు చేయడం వల్ల వర్షపాతం, వాయు వేగం, ఎండ తదితర వివరాలతో కూడిన వాతావరణ నివేదకను అధికారులకు ప్రతీ గంటకు ఒక సారి తెలిసే పరికరాన్ని ఏర్పాటు చేయాలి. ఇదే సందర్భంలో ఈ నివేదిక ప్రణాళిక సంస్థ ప్రధాన సర్వర్‌కు అనుసంధానించడం వల్ల లెక్కలు పూర్తి స్థాయిలో వచ్చే అవకాశం ఉంటుదని నిపుణులు చెబుతున్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 9: జిల్లాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి జాతీయ సాయి ఉత్తమ పురస్కారానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు డీఈవో అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, జవహార్ నవోదయ, ఏకలవ్య, మోడల్, రెసిడెన్షియల్, సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండీ ఎడ్యూకేషన్ అనుబంధ పాఠశాలల వారు అర్హులని తెలిపారు.

ఎస్పీఎం ట్రేడ్ యూనియన్ నాయకుడి మృతి

కాగజ్‌నగర్, జూలై 9: కాగజ్‌నగర్ ఎస్పీఎం ట్రేడ్ యూనియన్ నాయకుడు వల్లాల యాదగిరి మంగళవారం మృతి చెందాడు. ఎస్పీఎంలోని వివిధ సంఘాల నాయకులు వల్లాల యాదగిరి భౌతిక కాయానికి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

కాగజ్‌నగర్, జూలై 9: ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై అంజయ్య తెలిపారు. మంగళవారం షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత పెడ దారి పట్టకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వర్షం

- ఉప్పొంగి ప్రవహిస్తున్న ఒర్రెలు

ఆసిఫాబాద్, జూలై 9: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా మోస్తారు నుంచి భారీ వర్షం కురుస్తుంది. జిల్లా వ్యాప్తంగా 44.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి మండలాల్లో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, ఒర్రెలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కెరమెరి మండలంలో వరద నీరు పంట చేలలోకి వచ్చి చేరాయి. ఆసిఫాబాద్ మండలంలోని గుడిగుడి, అప్పపల్లి గ్రామాల వద్ద ఉన్న ఒర్రెలు ఉప్పొంగి ప్రవహించడంతో ఆయా గ్రామాల మధ్య రాక పోకలు నిలిచి పోయాయి. అలాగే కాగజ్‌నగర్, దహెగాం, బెజ్జూరు, చింతలమానేపల్లి మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. కాగా లింగాపూర్‌లో 91.2, ఆసిఫాబాద్‌లో 90.2, కెరమెరిలో 76.6, రెబ్బెనలో 66, సిర్పూర్(టి)లో 59.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సిర్పూర్(యు)లో 47.4, కాగజ్‌నగర్‌లో 41, వాంకిడిలో 40.4, జైనూరులో 39.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.


కెరమెరి మండలంలో పంట పొలాల్లోకి చేరిన వరదనీరు


ఆసిఫాబాద్ మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న గుడిగుడి ఒర్రె

బెజ్జూరు: మండలంలో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. ఇప్పటికే రైతులు సాగు చేస్తున్న పత్తి పంటకు వర్షం అనుకూలంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. రెండు మూడు రోజులుగా మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు పత్తి పంటకు ప్రాణం పోస్తోంది.

దహెగాం: మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలో మంగళవారం వార సంత కావడంతో చిరు వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు వార సంతకు వచ్చే ఆదాయంతో నీరు నిలకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కెరమెరి: మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుంది. ఆయా గ్రామాల్లో రైతుల పంట పొలాల్లో వర్షపు నీరు చేరింది. వాగులు, ఒర్రెలు ఉప్పొంగడంతో కుమరం భీం ప్రాజెక్టులోకి నీరు చేరుతోంది.

దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే


రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

వాంకిడి, జూలై 9: ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సేవాకేంద్రం పనితీరు, రికార్డులను పరిశీలించారు. అనతంరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను, నర్సరీను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో వివిధ పథకాల కోసం ప్రజలు చేసుకున్న దరకాస్తులను పరిశీలించాలని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాల న్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. మనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలలో సిద్ధంగా ఉంచాలన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందిర్శంచారు. వైద్యశాలలో ప్రతి రోజు వస్తున్న రోగుల వివరాలు నమోదు అవుతున్న వివిద కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో అంట వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యశాలలో రోగులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని గోయేగాం పాఠశాలను సందిర్శించి అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. తరగతి గదితో విద్యార్థులతో పాఠాలు చదివించారు. అమ్మఆదర్శ పనులను సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థులను నాణ్యమైన విద్యను అందిం చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, డీఎంహెచ్‌వో తుకారాం, ఎంపీడీవో వరలక్ష్మి, డీఎల్‌పీవో ఓమర్‌హుస్సేన్, ఎంపీవో ఖాజా అజీజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

జైనూర్, జూల్ 9: మండలంలోని ఉషేగావ్ రైతు వేదికలో మంగళవారం తేనెటీగల పెంపకంపై రైతులకు ఐటీడీఏ ఉట్నూర్ ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సందీప్‌కుమార్, జాతీయ బీ బోర్డు మెంబర్, ట్రైనర్ రమేశ్ మాట్లాడుతూ స్వచ్ఛమైన తేనె తయారీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు వెంకట్, ఏవో గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్సీ


మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్‌నగర్/రెబ్బెన, జూలై 9: కుమరం భీం జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్కను ఎమ్మెల్సీ దండే విఠల్ హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి సీతక్క పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాగజ్‌నగర్‌లోని ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, రాణా ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. రెబ్బెన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మంల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్యా రమేష్, రవికుమార్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దుర్గం సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవాజీ, సీనియర్ నేత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ ఆధ్వర్యంలో వేర్వేరుగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, రఫీక్, వసంతరావు, చిన్నమల్లన్న, అసాద్, మహేష్ గౌడ్, బాబురావు, గోపాల్‌నాయక్, నిజాం, మంగ, మురళీ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనీల్, ప్రశాంత్, సుధాకర్, గణేశ్, దాదాజీ, తిరుపతి, గుండయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలో మంత్రి సీత్క జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకిద్, నాయకులు దూర్రే సుభాష్, పెందోర్ ప్రభాకర్, ఆయూబ్ ఖాన్, శ్రీనివాస్, ఆనంద్, మహేష్, అడ అమృత్‌రావు, కనక సుదర్శన్, మెస్రం శంకర్, సోయం మోతిరాం పాల్గొన్నారు.

కెరమెరి: మండల కేంద్రంలోని నెహ్రూనగర్‌లో మంత్రి సీతక్క జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజాయత్‌ఖాన్, షేక్ రహూఫ్, జావీద్, ప్రకాష్, షారూక్ తదితరులు పాల్గొన్నారు.



వృత్తి విద్యాకోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

శ్రీరాంపూర్, జూలై 9: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి విద్యా కోర్సులకు సింగరేణి ఉద్యోగుల మహిళలు, పరిసర ప్రభావిత గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, క్లాత్/జ్యూట్/జంజర బ్యాగ్స్ తయారీ, కంప్యూటర్ కోర్సులను నేర్పిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, కులం సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తును 20వ తేదీలోగా శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

జైపూర్: ఎస్టీపీపీ ప్రభావిత గ్రామ ప్రాంతాల్లో మహిళలకు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి వృత్తి శిక్షణ కోర్సులకుదరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏడో తరగతి నుంచి పై చదువులు కలిగిన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఆర్‌కె 7 గనిలో రక్షణ సమావేశం

శ్రీరాంపూర్, జూలై 9: శ్రీరాంపూర్‌లోని ఆర్‌కె 7 గనిలో మంగళవారం ప్రత్యేక రక్షణ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు హాజరయ్యారు. గనిలో జరుగుతున్న ప్రమాదాలను ఎలా నివారించాలో చర్చించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుష్టంగా మాట్లాడారు. సమావేశంలో ఏజెంట్ రాముడు, మేనేజర్ శ్రీధర్, రక్షణాధికారి రవిశంకర్, పిట్ కార్యదర్శి రవీందర్, రక్షణ కమిటీ సభ్యులు, ఇంజనీర్లు, మైనింగ్ స్టాఫ్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య


శ్రీరాంపూర్‌లో దీక్షలు చేపడుతున్న సీతారామయ్య

శ్రీరాంపూర్, జూలై 9: సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య అన్నారు. బొగ్గు బ్లాకుల వేలంను నిలిపివేయాలని కోరుతూ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నిర్వహిస్తున్న దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరాయి. ముఖ్య అతిథిగా సీతారామయ్య హాజరై మాట్లాడారు. వేలం ద్వారా బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులు పొందితే సింగరేణికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మరి కొన్నేళ్లలో ప్రస్తుత గనులు మూత పడుతున్నందున, కొత్త గనుల అవసరం ఉందన్నారు. లేనిపక్షంలో ప్రస్తుత కార్మికులు అదనంగా ఉంటారని, కొత్త వారికి ఉపాధి లభించదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నాలుగు బొగ్గు బ్లాకు లను సింగరేణికే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పిట్ కార్యదర్శులు రాంచందర్, నర్సింగరావు, తిరుపతి, సత్తిరెడ్డి, జీవీ రావు పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: బొగ్గు గనుల వేలంను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు చిప్ప నర్సయ్య, బెల్లంపల్లిబ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్‌లు దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి వెంకటస్వామి, అక్బర్ అలీ, దాసరి తిరుపతిగౌడ్, ఇప్పకాలయ లింగయ్య, మంతెన రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, రమేశ్, వి రాజేందర్, సురేష్, శ్రీహరి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: సింగరేణి బొగ్గు గనుల వేలం పాటకు నిరసనగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ తిరుపతి, ఏరియా వైస్ ప్రసిడెంట్ బయ్య మొగిలి, కైరిగూడ పిట్ సెక్రటరీ మారం శ్రీనివాస్‌తో పాటు రామయ్య, సమి సురేష్, గజ్జల రాజయ్య, అమర్‌సింగ్, ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి ఆశోక్, వసీం, ఇంతియాజ్ పాల్గొన్నారు.



మందమర్రిలో దీక్షల్లో పాల్గొన్న నాయకులు

'సింగరేణి భవన్ ముట్టడికి తరలిరావాలి'

మందమర్రి టౌన్, జూలై 9 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు బావుల వేలంకు వ్యతిరేకంగా ఈ నెల 18న హైదరాబాద్‌లోని సీఎండీ సింగరేణి భవన్ ముట్టడికి, నిర్వహించే ధర్నాకు కార్మికులు తరలిరావాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ తెలిపారు. మందమర్రిలోని మంగళవారం కేకే 5 గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. వేలంలను రద్దు చేస్తేనే బొగ్గు బావుల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. నాలుగు బొగ్గు బ్లాకులను ఆంక్షలు, షరతులు లే కుండా సింగరేణికి కేటాయించాలన్నారు. మందమర్రికి సంబంధించి శ్రావనపల్లి గని వేలంను రద్దు చేయాలని పేర్కొన్నారు.మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ విచ్చలవిడి విధానాలను ప్రవేశపెడితే ప్రజలు ఊరుకోరని చెప్పారు. కొత్త బావులను అమ్మకానికి పెట్టడం సరికాదని అన్నారు. 33 శాతం బొగ్గు బావులలో వాటాలను ప్రైవేటుకు విక్రయించారని చెప్పారు. 20 శాతం అమ్మకాలు జరిగితే రాబోయే రోజుల్లో ఎవరు కాపాడలేరన్నారు. కార్మిక వర్గం వాస్తవాలను గ్రహించి భావి తరాల భవిష్యత్ కోసం తాము చేసే పోరాటాల్లో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి అల్లి రాజేందర్, భరత్, వెంకటేష్ పాల్గొన్నారు.

యాజమాన్యం కార్డుల విధానం రద్దు చేయాలి

శ్రీరాంపూర్, జూలై 9: రక్షణ పేరుతో సింగరేణి యాజమాన్యం ఎల్లో, రెడ్ కార్డుల విధానం తీసుకురావడం సరికాదని, దానిని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ, మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ సూపర్‌వైజర్లు అన్నారు. కార్డుల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, విభాగాల పై మంగళవారం ఆందోళనలు నిర్వహించి, అధిపతు లకు వినతిపత్రాలు అందజేశారు. యాజమాన్యం ప్రకటనతో మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ సూపర్‌వైజర్లు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి, మూడుసార్లు తప్పు చేస్తే ఎల్లో కార్డు అమలు, ఆ తరువాత రెడ్ కార్డుతో చార్జిషీట్లు, సస్పెండ్లు, ఇంక్రిమెంట్ కోతలు, ఇంకా తీవ్రమైన శిక్షలు వేసే విధానాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే కోల్‌మైన్స్ రెగ్యులేషన్ రూల్స్ ప్రకారం రక్షణ పేరుతో సూపర్‌వైజర్ స్టాఫ్‌కు శిక్షలు విధిస్తున్నారని, మళ్లీ అదనంగా ఎల్లో కార్డు, రెడ్ కార్డు విధానం అమలు చేయడం సరికాదని చెప్పారు. చట్టంలో, నిబంధనల్లో లేని విధానాలు అవలంబించడం సంస్థకు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని తెలిపారు. ఆందోళనల్లో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కోశాధికారి జి. నాగభూషణం, మైనింగ్ స్టాఫ్ ఏరియా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి రాజశేఖర్, రామోజీ, గౌసుద్దీన్, రమేష్, శ్రీకాంత్, రామారావు, శ్రీనివాస్, సాయిబాబా, కృష్ణమూర్తి, పిట్ కార్యదర్శులు, ఇతర మైనింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

భీమారం, జూలై 9: భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతులు మాట్లాడుతూ మద్దికల్ శివారులోని సర్వే నెంబరు 727 నుంచి 732, 757, 758లో 35 ఎకరాలను 70 సంవత్సరాల క్రితం నుంచి సాగు చేస్తున్నామన్నారు. 1981లో అప్పటి ప్రభుత్వం భూమి పట్టాలు ఇచ్చిందన్నారు. ఇప్పటికీ తామే సాగు చేసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో భూ రికార్డుల ప్రక్షాళనలో తాతల పేరు మీద ఉన్న భూమిని అక్రమంగా కొందరు పట్టాలు చేసుకోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు. రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. కట్ట నాగరాజు, అతని అనుచరులు భూమి కాజేద్దామని గతంలో తమపై దాడులకు దిగారని, గత సంవత్సరం పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టామని తెలిపారు. ప్రస్తుతం పత్తి పంట వేశామని, నాగరాజు, అతని అనుచరులు తమ పంటలను ట్రాక్టర్లతో ధ్వంసం చేశారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి భూమి తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని, వారితో తమకు ప్రాణభయం ఉందని పేర్కొన్నారు. రైతులు దుర్గం వెంకటస్వామి, పద్మ, తిరుపతి, స్వామి, మహేశ్వరి , లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారు


చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న సడువలి, కుటుంబీకులు

చెన్నూరు, జూలై 9 : పట్టణానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు గురి చేస్తున్నారని, వారి నుంచి కాపాడాలని పట్టణానికి చెందిన దివ్యాంగుడు సడువలి మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో తన గోడును వెళ్లబోసుకున్నాడు. గెర్రె కాలనీలో నివాసం ఉంటున్న దివ్యాంగుడు నూకల సడువలికి సర్వే నెంబరు 869, 862లో మొత్తం 3 ఎకరాల 16 గుంటల వ్యవసాయ భూమి ఉంది. కొంత కాలంగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తన భూమిలోకి వచ్చి దౌర్జన్యం చేస్తున్నారన్నారు. భూమికి నీకు సంబంధం లేదని, ఇక్కడ నుంచి వెళ్లిపోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరిస్తున్నారని వారు తమ గోడును వెల్లబోసుకున్నారు. 30 సంవత్సరాల క్రితం నుంచి తన తండ్రి పేరు మీద ఇప్పుడు నా పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయని వాపోయాడు. అధికారులు స్పందించి భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని సడువలి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

భూ ఆక్రమణపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

మందమర్రిరూరల్, జూలై 9: భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు స్థానికులు వినతి పత్రం అందించారు. స్థానికులు మాట్లాడుతూ కేకే ఓసీపీ పక్కన ఉన్న స్థలంలో 60 సంవత్సరాలుగా అంత్యక్రియలకు, సమాధులకు ఆ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నామని పేర్కొన్నారు. ఇటీవల పవన్‌కుమార్ అనే వ్యక్తి ఆ స్థలాన్ని దున్నించి కబ్జాకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. రోడ్డు పక్కన స్థలం కావడంతో భూమికి రేటు పెరగడంతో భూమిని కాజేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. వెంటనే భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రహదారి ఇలా.. నడిచేదెలా...


నిరసన తెలుపుతున్న స్థానికులు

కాసిపేట, జూలై 9: మల్కేపల్లి పంచాయతీ పరిధిలోని ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వైకుంఠధామం వరకు రహదారి నిర్మించాలని మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సీపీఎం మండల కార్యదర్శి సిడాం జంగుబాయి మాట్లాడుతూ కొన్నేండ్లుగా కంకలొర్రె వైపునకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న వర్షం కురిస్తేనే రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికి వీలు లేకుండా ఉందన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. రాజేష్, లక్ష్మీ, రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

కన్నెపల్లి, జూలై 9: జన్కాపూర్ రైతువేదికలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు నూతన విద్యాబోధనపై సీడీపీవో ఉమాదేవి, సూపర్‌వైజర్లు మమత, రమాదేవిలు శిక్షణఇచ్చారు. వారు మాట్లాడుతూ చిన్నారులకు పాఠ్యాంశాల్లోని అంశాలను నిర్బంధ విద్యలా కాకుండా ఆటాపాటలతో చిన్నారులు ఉల్లాసంగా గడుపుతూ నేర్చుకునేలా బోధించేందుకు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రైవేటు ప్లేస్కూల్స్‌కు వెళ్లే పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రతీ టీచర్‌బోధించేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.


శిక్షణలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు







టీచర్ల బదిలీ... విద్యార్థుల కంటతడి


ఉపాధ్యాయులను అడ్డుకుంటున్న విద్యార్థులు

చెన్నూరు, జూలై 9: చెన్నూరు మండలం ఎనగుట్ట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పుట్ట శ్రీనివాస్, సిరంగి పవన్‌లు బదిలీపై వెళ్తుండగా మంగళవారం విద్యార్థులు కంటతడిపెట్టుకున్నారు. పాఠశాలను వదిలి వెళ్లవద్దని విద్యార్థులు తల్లడిల్లిపోయారు. స్కూల్‌ను విడిచి వెళ్లవద్దని గేటు వద్ద అడ్డుకున్నారు. విద్యార్థుల ప్రేమకు టీచర్లు ఉప్పొంగిపోయారు. మళ్లీ వస్తామని కన్నీళ్లు పెట్టుకోవద్దని సముదాయించారు. బరువెక్కిన హృదయాలతో టీచర్లు పాఠశాల నుంచి వెళ్లిపోయారు.

చెట్టును ఢీకొన్న కారు

బెల్లంపల్లి(తాండూర్), జూలై 9: రేపల్లెవాడ సమీపంలో మంగళవారం నాగ్‌పూర్ నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. కారు నుజ్జునుజ్జు కాగా అందులో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. అతి వేగంతో కారు నడపడంతో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. కారులో ఉన్న బెలూన్‌లు తెరుచుకోవడంతో స్వల్ప గాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న నాగ్‌పూర్‌కు చెందిన నలుగురికి గాయాలు కావడంతో స్థానికులు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఏఎస్‌ఐ నర్సయ్యను అడగగా ప్రమాదానికి గురైన వారి వివరాలు తెలియరాలేదని పేర్కొన్నారు.

గేదెను ఢీకొని వ్యక్తికి గాయాలు

భీమారం, జూలై 9: మండల కేంద్రంలోని మంచిర్యాల - చెన్నూరు రహదారిపై మంగళవారం రాత్రి బైక్‌పై వస్తున్న వేమునూరి శరణ్ గేదెను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి మంచిర్యాలలోని ఆసుపత్రికి తరలించారు. బైక్ నుజ్జయ్యింది. పశువుల యజమానులు రోడ్లపై పశువులను విచ్చలవిడిగా వదిలేస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

కొనసాగుతున్న కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

బెల్లంపల్లి, జూలై 9: పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంసెట్ 2024 కౌన్సెలింగ్‌కు మంగళవారం 452 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు. అలాగే పాలిసెట్ 2024 రెండో దఫా కౌన్సెలింగ్‌కు 53 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను కౌన్సెలింగ్ అధికారులు పరిశీలించినట్లు తెలిపారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

వాంకిడి, జూలై 9: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని ఎస్సై సాగర్ అన్నారు. మండలంలోని బంబార గ్రామంలో మంగళ వారం బోయిరే ప్రకాష్ కిరాణ దుకాణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కిరాణ దుకాణం యజమాని ప్రకాష్‌ను కోరగా వెంటనే స్పందించి నాలుగు సీతఈ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు ఆయనను అభినందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో జరిగే నేరాలు నియంత్రించేందుకు సులువుగా ఉంటుందని అన్నారు. సీసీ కెమెరాలు ఉన్న గ్రామాల్లో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని చెప్పారు. సీసీ కెమె రాలు మరింత భద్రత కల్పిస్తాయని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రేపు దివ్యాంగులకు రాయితీ బస్‌పాసుల మేళా

బెజ్జూరు, జూలై 9: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం దివ్యాంగులకు రాయితీ బస్ పాస్ మేళాను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమేశ్‌రెడ్డి, డీఎం విశ్వనాథ్ తెలిపారు. ఈ మేళాను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులకు పంటలపై అవగాహన

సిర్పూర్(టి), జూలై 9: సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తంలో భాగంగా వీసీ ద్వారా రైతులకు పంటల సాగుపె శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఏడీఏ మనోహర్ మాట్లాడుతూ రైతులకు వానాకలంలో వరి, పత్తి, సోయ తదితర పంటల సాగుపై సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏవో మదులత, ఏఈఓ రామకృష్ణ పాల్గొన్నారు.

మందమర్రి రూరల్: శంకర్‌పల్లి గ్రామపరిధిలోని సండ్రోన్‌పల్లి రైతు వేదికలో మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జగిత్యాల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త గోన్యా నాయక్ వాతావరణ పరిస్థితులపై , వరి వంగడాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో రాజేశం, ఏఈవో ముత్యం తిరుపతిలు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంటలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు ఫిరోజ్, రాయమల్లు, మహేందర్,మల్లారెడ్డి, నయీం, చిన్నక్క, భూమక్క తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

సిర్పూర్(టి), జూలై 9: జూనియర్ లెక్చరర్ల ఫలితాల్లో సిర్పూర్(టి) మండల కేంద్రానికి అవేజుల్ రహెమాన్ ఉర్దు మీడియంలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించడంతో మంగళవారం పలువురు అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రహెమాన్ సోషల్ వెల్ఫేర్‌లో సైతం మంచి ప్రతిభ కనబర్చాడు. కాగా రహెమాన్ తండ్రి మండల కేంద్రంలో చిన్న పాన్‌టేల నడిపిస్తుండడం, కుమారుడు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో నాయకులు జునేద్‌అహ్మద్, సోహెల్ అహ్మద్, ఇఫ్తుస్సేన్, ముబీన్ అహ్మద్, ఖుర్షీద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, జూలై 9: సీసీసీలోని సింగరేణి పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్-2024లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ పొందేందుకు www.scp.polytechnic.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో వేరే కళాశాలలో సీటు పొంది ఉంటే, దానిని రద్దు చేసుకొని, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, 3 సెట్ల జిరాక్స్ కాపీలు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం వెంట తీసుకొని రావాలని సూచించారు. అడ్మిషన్ పొందిన వారు ఫీజును గూ గుల్ పే/ఫోన్ పే ద్వారా చెల్లించాలని, నగదు తీసుకోమని తెలిపారు.

గుండెపోటుతో చితా అనే డాగ్‌స్క్వాడ్ మృతి

- 6 ఏళ్లుగా సేవలందించిన డాగ్‌స్క్వాడ్
- అధికార లాంఛనాలతో ఖననం





మృతి చెందిన డాగ్‌స్క్వాడ్ (ఫైల్), అధికార లాంఛనాలతో ఖననం చేస్తున్న అధికారులు

జన్నారం, జూలై 9: కవ్వాల టైగర్ జోన్‌లో అటవీ పరిరక్షణకు, వన్యప్రాణుల పరిరక్షణలో అధికారులకు సహకరించిన డాగ్‌స్క్వాడ్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందింది. ఆరు సంవత్సరాలపాటు విశిష్ట సేవలు అందించినందుకుగాను ఈ శునకానికి అధికార లాంఛనాలతో ఖననం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన ఈ శునకం 2018 మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ప్రత్యేక శిక్షణ పొందింది. డిసెంబర్ 17న కవ్వాల టైగర్ రిజర్వుకు దీనిని కేటాయించారు. దీనికి చీతా అనే పేరు పెట్టారు. గత 6 సంవత్సరాలలో దీని సహకారంతో అధికారులు 16 కేసులను ఛేదించారు. వన్యప్రాణులను వేటాడిన నిందితులను పట్టుకోవడంలో ముఖ్య పాత్ర పోషించింది. మండల కేంద్రంలోని అటవీ కార్యాలయ ప్రాంగణంలోని ఒక గదిలో శునకాన్ని ఉంచే వారు. ఉదయం చూసే సరికి గదిలో మృతి చెంది ఉంది. మండల పశువైద్యుడికి సమాచారం ఇవ్వగా పోస్టుమార్టం నిర్వహించి గుండెపోటుతో మృతి చెందినట్లు ధ్రువీకరించారని ఎఫ్ఆర్‌వో సుష్మారావు తెలిపారు.2012లో కవ్వాల్‌ను టైగర్ జోన్‌గా ప్రకటించిన తరవాత డాగ్‌స్క్వాడ్ సహకారంతో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోగలిగారు. అంతటి సేవలు అందిం చిన డాగ్ స్క్వాడ్‌కు అటవీ కార్యాలయ ప్రాంగణంలో అటవీ శాఖ అధికారులు అధికారిక లాంఛనాలతో ఖననం చేశారు.

క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దు

లక్షెట్టిపేటరూరల్, జూలై 9: క్షణికావేశంలో నేరాలు చేసి జైలు పాలు కావద్దని లక్షెట్టిపేట కోర్టు ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి సంపత్ అన్నారు. మంగళవారం సబ్ జైలులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తన అలవాటు చేసుకోవాలని సూచించారు. కోర్టు చట్టాలపై ఖైదీలకు అవగాహన కల్పించారు. సబ్ జైలర్ స్వామి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పనిచేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 9 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా అధికారులు పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. శాంతికుమారి మాట్లాడుతూ ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో నిర్దేశిత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేయాలని, ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటుతున్నామని, పాఠశాలల్లో అభివృద్ధి, మరమ్మతు పనులు దాదాపు పూర్తి చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా అటవీ అధి కారి శివ్‌ఆశిష్‌సింగ్, డీఆర్‌డీవో కిషన్, డీఈవో యా దయ్య, డీఎంహెచ్‌వో అనిత, డీపీవో వెంకటేశ్వ ర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ఎమ్మెల్యే పీఏతో ప్రాణహాని

బెల్లంపల్లి, జూలై 9: బెల్లంపల్లి ఎమ్మెల్యే పీఏ ప్రసాద్‌తో ప్రాణహాని ఉందని న్యాయవాది మమత మంగళవారం హైకోర్టు ఎదుట నిరసన తెలిపిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. రడగంబాల బస్తీకి చెందిన విక్టోరియాకు భర్త ఉన్నప్పటికీ ఒంటరి మహిళ పింఛన్ తీసుకుంటుందనే విషయంపై కలెక్టర్‌కు మమత ఫిర్యాదు చేశానన్నారు. ఈ విషయంపై మాట్లాడుదామని విక్టోరియా సోమవారం రడగంబాలబస్తీకి పిలిపించిందని, తాను మాట్లాడుతున్న సమయంలో విక్టోరియాతోపాటు కొందరు దాడి చేశారని పేర్కొంది. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో హైకోర్టు ఎదుట నిరసన చేపట్టినట్లు తెలిపింది. ఎమ్మెల్యే పీఏ విక్టోరియాకు పరిచయస్తుడు కావడంతో అతని దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన కలుగజేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని, వారితో తనకు ప్రాణహాని ఉందని తెలిపింది. ఈ విషయంపై బెల్లంపల్లి టూ టౌన్ ఎస్‌ఐ రమేష్‌ను వివరణ కోరగా మమత, విక్టోరియాలు ఫిర్యాదు చేశారని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు

జైపూర్, జూలై 9: అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్ యజమానులపై పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని ఏసీపీ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఏసీపీ కార్యాలయంలో ఎస్‌ఐ శ్రీధర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందారం, రామారావుపేట గ్రామాల శివారులో అనుమతులు లేకుండా 70 ట్రాక్టర్ల ఇసుక కుప్పలను సీజ్ చేశామని పేర్కొన్నారు. ఆదివారం ఇందారంలో కొందరు యువకులు అక్రమ రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ల వీడియోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో పెట్టారని వారిపై దాడి చేసిన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేశామన్నారు. పోలీసు, రాజకీయ నాయకుల పేర్లు చెప్పి ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మహ్మద్‌జైనొద్దీన్, శ్రీనివాస్, సాయికృష్ణ, పల్ల రాజశేఖర్, రాహుల్, బూకల స్వామి, వైద్య శేఖర్, సంపత్, దీపులను తహసీల్దార్ వనజా రెడ్డి ఎదుట బైండోవర్ చేశామన్నారు.



తహసీల్దార్ ఎదుట ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల బైండోవర్

అట్రాసిటీ కేసు నమోదు

భీమారం, జూలై 9 : మండలానికి చెందిన కట్ట నాగరాజుపై మంగళవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాములు తెలిపారు. ఆరేపల్లి గ్రామానికి చెందిన దుర్గం రాములుకు చెందిన సర్వే నెంబరు 729లో భూమిని, చుట్టు పక్కల ఉన్న దళితుల రైతులకు చెందిన సుమారు 35 ఎకరాల భూమిలో పత్తిపంటను ఈ నెల 7న నాగరాజు ధ్వంసం చేయడమే కాకుండా కులం పేరుతో దూషించాడని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కేసులను త్వరగా పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ

మంచిర్యాల అర్బన్, జూలై 9: జిల్లాలో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డీసీపీ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు నమ్మకం కల్పించేలా విధులు నిర్వర్తించాలన్నారు. సమగ్ర విచారణతో ప్రతీ నిందితుడికి శిక్షపడేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, మహిళలకు సంబంధించిన కేసులపై ఆరా తీశారు. గంజాయి సరఫరా, నిల్వ, అమ్మకం, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయాలన్నారు. ప్రతీ వారంలో ఒకసారి కోర్టు సిబ్బందితో అధికారులు సమావేశం కావాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏసీపీలు ఆర్.ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీసుల పల్లె నిద్ర

జన్నారం, జూలై 9: తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఎస్‌ఐ రాజవర్ధన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. ఎదుటి వారి పట్ల ప్రేమ, ఆప్యాయతతో ఉండాలని, ఏ సమస్య ఉన్నా పోలీసులకు తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జాడి గంగాధర్, చంద్రయ్య, గ్రామస్థులు, పోలీసులు పాల్గొన్నారు.

పునర్నిర్మాణం దిశగా..

- సికాస, రాడికల్ విభాగాలపై ప్రత్యేక దృష్టి
- విస్తరిస్తున్న మావోయిస్టు కార్యకలాపాలు
- రిక్రూట్‌మెంట్ పెంచడమే లక్ష్యంగా కార్యాచరణ
- అప్రమత్తమైన పోలీస్ శాఖ
- ఎక్కడికక్కడే అరెస్టులతో నిరోధించే యత్నం

మంచిర్యాల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా బలోపేతం అయ్యే పనిలో అగ్రనాయకత్వం నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల చోటు చేసుకున్న పలు పరిణామాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. జిల్లాలో రిక్రూట్‌మెంట్ పెంచేందుకు మావోయిస్టు పార్టీ అగ్రనేతలు తరుచుగా ఇక్కడికి వస్తుండటం బలం చేకూర్చుతోంది. మావోయిస్టుల కార్యకలాపాలను అణిచివేసే దిశగా పోలీసుశాఖ కార్యాచరణ చేపడుతోంది.

రాడికల్ విభాగం ఏర్పాటులో భాగంగా...

మావోయిస్టు పార్టీకి అనుబంధంగా రాడికల్ విభాగాన్ని పునర్నిర్మించేందుకు ఇటీవల ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాడికల్ విభాగం పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేయడమే దీనికి నిదర్శనం. రాడికల్ విభాగంలో రిక్రూట్‌మెంట్‌ను పార్టీ ప్రోత్సహిస్తు న్నట్లు సమాచారం. మరోవైపు మావోయిస్టు అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస)ను కూడా పునర్నిర్మించేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సికాస అగ్రనేత రమాకాంత్ ఎన్‌కౌంటర్, పోలీసుశాఖ సికాస కార్యకలాపాలపై దృష్టి సారించడంతో సంస్థ పూర్తిగా కను మరుగైంది. సికాసకు పునరుజ్జీవనం పోసే విధంగా ప్రస్తు తం మావోయిస్టు పార్టీ మళ్లీ అడుగులు వేస్తోంది.

వరుస లేఖలతో ఉనికిని చాటుతున్న పార్టీ...

మావోయిస్టు పార్టీ ఇటీవల వరుసగా లేఖలు విడుదల చేస్తూ తన ఉనికిని చాటుకొనే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న పలు కార్యకలాపాలపై స్పందిస్తున్న మావోయిస్టు కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ పేరిట విడుదలవుతున్న లేఖల ద్వారా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు..

మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు ఊపందుకున్న నేపథ్యంలో పోలీస్‌శాఖ అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. మావోయిస్టుల కార్యకలాపాలను అడ్డుకునేందుకు నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లోని యువకులను మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్శితులు కాకుండా ప్రణాళికలు రచిస్తోంది. తద్వారా మావోయిస్టుల ఆచూకీ తెలుసుకునేందుకు తన నిఘా వ్యవస్థను మరింతగా పటిష్టం చేసుకోవడం ద్వారా పార్టీ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతోంది.

యువత పెడదారి పట్టవద్దు: రామగుండం సీపీ శ్రీనివాస్

మావోయిస్టు కార్యకలాపాలు ఊపందుకున్న నేపథ్యంలో యువత పార్టీ వైపు ఆకర్శితులు కాకుండా పల్లె నిద్ర కార్యక్రమాన్ని ప్రారంభించాం. అసాంఘిక కార్యకలాపాల వైపు పయనించి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. పటిష్టమైన నిఘా వ్యవస్థ ద్వారా మావోయిస్టుల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పసిగట్టడం ద్వారా అడుకట్ట వేయగలుగుతున్నాం. అసాంఘిక శక్తులకు మద్దతు తెలిపే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గుట్కాల పట్టివేత

దండేపల్లి, జూలై 9: నిషేధిత అంబర్‌ను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని ఎస్సై ఉదయ్‌కిరణ్ పోలీసు సిబ్బందితో మంగళవారం చిల్కగూడం వద్ద పట్టుకున్నారు. జన్నారం నుంచి లక్షెట్టిపేట వైపునకు వస్తున్న టీఎస్ 19టిఏ 3574 వ్యాన్‌లో 24 సంచులలో అంబర్ బ్యాగులు అక్రమంగా తరలిస్తున్నారని పక్కా సమాచారంతో ఎస్సై సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనంలో అక్రమంగా తరలిస్తున్న అంబర్ బ్యాగులను పట్టుకున్నారు. సుమారు దీని విలువ రూ.6లక్షల ఉంటుందన్నారు. జన్నారం మండలం లక్ష్మీపూర్ తండా చెందిన బనవత్ మోహన్, బంగారు తండ్రాకు చెందిన బనవత్ సంతోష్‌లను అదుపులోకి తీసుకోని 24 సంచుల 624 కిలోల నిషేధిత అంబర్ గుట్కాల సంచులను పోలీసుస్టేషన్‌కు తరలించి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



గుట్కాలను పట్టుకున్న పోలీసులు

బాల్య వివాహాలను అరికట్టాలి

జైపూర్, జూలై 9 : బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతీ మహిళ కృషి చేయాలని మహిళ సాధికారక హబ్ ఫైనాన్షియల్ లిటరసీ అధికారి లిప్సిక పేర్కొన్నారు. మంగళవారం శెట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు లింగ వివక్షత, లింగ సమానత్వం, గర్భిణీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, నూతన చట్టాల గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ పుట్టిన శిశువుకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. విద్యతోనే సమాజంలో మహిళలకు గౌరవం లభిస్తుందన్నారు. పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలని సూచించారు. సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య, ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్‌వాడీ టీచర్ శ్రీవాణి, జమున, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

వ్యాధుల నియంత్రణకు చర్యలు

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ఆసిఫాబాద్, జూలై 9: జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.. హైదరాబాద్ నుంచి మంగళవారం రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వాహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. మహిళాశక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనులు, పంట సాగు, ఉద్యోగుల సాధారణ బదిలీలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ధరణి నిర్వహణపై దృష్టి సారించాలని తెలిపారు. వనం మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలన్నారు. నర్సరీలు, ప్రకృతి వనాలలో మొక్కల పెంపకం లక్ష్యానికి అనుగుణంగా సిద్ధం చేయాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ మార్గాల ద్వారా ప్రోత్సహిస్తూ అవసరమైన శిక్షణ, బ్యాంకు లింకేజీ రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి రెండు జతల ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలంలో పంటల సాగుపై రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. సాగుకు అవసరమైన మెలుకువలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో పాటు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి తహసీల్దార్, ఆర్‌డీవో, కలెక్టర్ స్థాయిలలో త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం ద్వారా నిర్దేశంచిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేసే పనులు, క్యాంటీన్ల ఏర్పాటు, ఇల్లాలు 78 మీ సేవా కేంద్రాలు, చేపల పెంపకం, కోళ్ల ఫారం, డెయిరీ ఫారం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం వచ్చిన దరఖాస్తుల నమోదులో పొరపాట్లపై జిల్లాలో 15 మండల కేంద్రాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా ప్రతి పాఠశాలలో తాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలల నిర్మాణం, అదనపు తరగతి గదుల మరమ్మతుల పనులు చేపడుతున్నామని తెలిపారు. వానాకాలంలో జిల్లాలోని రైతులకు పత్తి విత్తనాలు, ఎరువుల విక్రయాలపై పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నకిలీ విత్తనాల నివారణకు చర్యలు తీసుకోవం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య సిబ్బంది, ఆశా, ఆరోగ్య కార్యకర్తల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులను రోజు వారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. వచ్చే పది రోజుల్లోగా అ న్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఉద్యోగుల సాధారణ బదిలీపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతామని తెలిపారు. అధికారులను సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో సంబంధింత శాఖల అధికారులు పాల్గొన్నారు.,

పంట సాగులో మెలకువలు అందించడమే ధ్యేయం

ఆసిఫాబాద్, జూలై 9: రైతులకు పంట సాగులో ఎదురయ్యే సమస్యలను అధగమించడంతో పాటు అధిక దిగుబడి కోసం మెలకువలు అందించేందుకు రైతు నేస్తం ఎంతగానో ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రలోని జన్కాపూర్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం 15వ ధారావాహిక కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరి పంటలో స్వల్ప కాలిక రకాల సాగు, ముఖ్యమైన పంటలలో కలుపు యజమాన్యంపై రాష్ట్ర స్థాయి శాస్త్రవేత్తల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మూడు రైతు నేస్తం వీసీ యూనిట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ముఖాముఖి కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ముందు ఉంచి సందేహాలు నివృత్తి చేసుకొని మంచి దిగుబడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మిలింద్‌కుమార్, ఏఓ ఖాదర్ హుస్సేన్, ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

ఇస్రోను సందర్శించిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



ఇస్రోను సందర్శిస్తున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

ఆసిఫాబాద్, జూలై 9: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటీడీఏ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోట ఇస్రో ఎస్ఆర్ఎస్‌సీని సందర్శించారు. సందర్భంగా విద్యార్థులు శాస్త్రవేత్తలతో పరిచయం, ఇస్రో కార్యక్రమాలు, రిమోట్ సెన్సింగ్, భవిష్యత్ ప్రాజెక్టులు, లాంచ్‌వాహనాలు, రాకెట్ ప్రదర్శన గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులకు టెక్నాలజీ పరంగా ఇది ఎంతో ప్రేరణ కలిగిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు.

నేడు వారసంత వేలం

దహెగాం, జూలై 9: మండలంంలోని కుంచవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం వారసంతకు వేలం పాట నిర్వహించనున్నామని ఎంపీడీవో రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 25 వేల రూపాయల దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఈఎన్టీ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



ఆసుపత్రి సిబ్బందితో ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, జూలై 9: హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఈఎన్టీ ఆసుపత్రిని మంగళవారం సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు సందర్శించారు. ఈ సందర్భంగా చెవి, ముక్కు, గొంతు నొప్పి సమస్యలకు అందుతున్న సేవలను అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందేలా చూడాలి

మందమర్రి టౌన్, జూలై 9: నిరంతరం బొగ్గు బావుల్లో పని చేస్తున్న ఉద్యో గులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరామరి ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య తెలిపారు. నాగపూర్‌లో జరుగుతున్న ఆరోగ్యం, రక్షణ సెమినార్‌లో మంగళవారం పలువురు మాట్లాడారని చెప్పారు. ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సమావేశాలని నిర్వహించాలని కోరామని తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని లేగదూడ మృతి

చింతలమానేపల్లి, జూలై 9: మండలంలోని కర్జవెల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని లేగదూడ మృతి చెందింది. లేదదూడ గ్రామానికి చెందిన కుబిడే ఎర్రయ్యదిగా గుర్తించారు. కంకర లోడ్‌తో గూడెం వైపు వాహనాలు అతి వేగంగా వెళ్లున్నాయని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

తిర్యాణి, జూలై 9: మండల కేంద్రానికి చెందిన అల్లం గంగ తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా మంగళవారం పోలీసులు ఆమెకు అందజేశారు. ఇటీవల గంగ తన ఫోన్ పోగొట్టుకుంది. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్ గుర్తించి మంగళవారం బాధితురాలికి అందజేశారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్, జూలై 9: మండలంలోని బూర్గుడ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని మంగళవారం టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివ్ డీఈవో అశోక్‌కు ఫిర్యాదు చేశారు. హెచ్‌ఎం ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తున్నారని. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కలతోనే మానవ మనుగడ



చింతలమానేపల్లిలో మొక్కలు నాటుతున్న ఎస్సై నరేష్

చింతలమానేపల్లి, జూలై 9: మొక్కలతోనే మానవుల మనుగడ అని చింతలమానేపల్లి ఎస్సై నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం వన మహోత్సవంలో భాగంగా పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

వాంకిడి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని మాజీ సర్పంచ్ పవన్ ప్రకాష్ అన్నారు. ఖమాన నర్సరీలో మంగళవారం ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఇంటింటికి ఆరు మొక్కల అందించే విధంగా కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి పోశం, ఎఫ్ఏ దేవిదాస్, ఆనందరావు, రేణుక, పోచుబాయి, పుష్పలత, శేఖర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలో మంగళవారం ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా వనమ మోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అలాగే ఆరు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో కృష్ణమూర్తి, కార్యదర్శులు, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.




సిర్పూర్(టి)లో మొక్క నాటుతున్న ఎంపీడీవో సత్యనారాయణ

ప్రాజెక్టు శిఖం భూమిని కాపాడాలి

- ఆర్ఐ గోపాల్‌కు మత్స్యసహకార సంఘం నాయకుల వినతి

దహెగాం(పెంచికలపేట), జూలై 9: పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామ పరిధిలోని ఉచ్చమల్లవాగు ప్రాజెక్టు శిఖం భూమిని కాపాడాలని మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఐ గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రాజెక్టు శిఖం భూమిని దరోపగల్లి గ్రామస్తులు ఆక్రమించుకుంటున్నారని వివరించారు. భూమి ఆక్రమణకు గురైతే తాము జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైనే ఆధారపడి తాము కుటుంబాలను పోషించుకుంటున్నామని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సోమన్న, మల్లేష్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



- రెండేళ్ల క్రితం పనులు ప్రారంభం
- అసంపూర్తిగా నిర్మాణ పనులు
- ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా ప్రారంభం
- రోడ్లపైనే కూరగాయల విక్రయాలు
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు


రోడ్లపైనే కూరగాయల విక్రయాలు

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు మోక్షమెప్పుడో?

చెన్నూరు పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అసంపూర్తిగా మిగిలింది. రెండేళ్ళ క్రితం అప్పటి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం కూరగాయలు, మాంసం విక్రయించేందుకు అధునాతన వసతులతో కూడిన భవన నిర్మాణాన్ని ప్రారంభించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని మంత్రి చేతుల మీదుగా హడావుడిగా ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడలేదు. మిగిలి ఉన్న పనులు పూర్తి చేసి మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

చెన్నూరు, జూలై 9: ఎండనక, వాననకా రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారుల ఆశలు అడియాసలుగానే మిగిలాయి.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం మొదలు కావడంతో ఆశలు చిగురించినా పనులు అర్థంతరంగా నిలిచిపోయాయి. ఇరుకైన రోడ్లు, వాటిపై కూరగాయల అమ్మకాలతో రైతులు, వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండేళ్ళ క్రితం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి రూ.7.2 కోట్లు మంజూరయ్యాయి. ఒకే చోట కూరగాయలు, మాంసం విక్రయించేందుకు అధునాతన వసతులతో కూడిన భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే పనులు నత్తనడకన సాగడం, అసెంబ్లీ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని అప్పటి మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం ప్రభుత్వం మారడం, అధికారులు, ప్రజాప్రతినిధులు అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. నాయకుల నిర్లక్ష్యం ఫలితంగా భవనం అసంపూర్తిగానే మిగిలిపోయింది. దీంతో మందుబాబులకు అడ్డాగా మారింది.

చెదిరిన ఆశలు...

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో వ్యాపారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించకపోవడంతో వ్యాపారులు, రైతుల ఆశల చెదిరిపోయాయి. భవనం అసంపూర్తిగా ఉండడంతో వ్యాపారులు, రైతుల కష్టాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయి. జగన్నాథస్వామి ఆలయం పరిధిలోని మార్కెట్ ప్రాంతం, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గాంధీ చౌక్, రాజీవ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్డుకిరు వైపులా కూర గాయల అమ్మకాలతో పాటు చికెన్, మటన్ సెంటర్ల నిర్వహణ కొనసాగుతోంది. రోడ్ల పైనే మాంసం విక్రయాలతో దోమలు విజృంభించి అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ దీనిపై దృష్టి సారించి అసంపూర్తి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పూర్తి చేయించి వ్యాపారులు, రైతులకు అందుబాటులోకి తెస్తే ప్రయోజనం కలుగుతుందనే అభిప్రాయాలున్నాయి.

మొత్తంగా 108 స్టాళ్లు

సమీకృత భవనంలో మొత్తం 108 స్టాల్స్ నిర్మించారు. కూరగాయలు, చిరు వ్యాపారుల కోసం 70, నాన్‌వెజ్ కోసం 30, పూల వ్యాపారుల కోసం 8 స్టాల్స్‌ను నిర్మించారు.

ఎంతో ఆశపడ్డాం: రమేష్, వ్యాపారి



మూడు దశాబ్దాలుగా రోడ్లపైనే కూరగాయల వ్యాపారం చేస్తున్నా. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం మంజూరు కావడంతో సంతోష పడ్డాను. నేటికి అసంపూర్తిగానే మిగిలి ఉండడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి.

మా కష్టాలు ఎవరు తీర్చలేరు
రాజక్క, కూరగాయల వ్యాపారి



రోడ్లపైనే ఎండకు, వానకు కూరగాయలు విక్రయిస్తున్నాం. ఎన్నికల సమయంలో కూరగాయల విక్రయానికి భవనం నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప అమలులోకి తేవడం లేదు. రెండు సంవత్సరాల క్రితం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం ప్రారంభించినా నేటికి వినియోగంలోకి రాలేదు.


ఇంటిగ్రేటెడ్ భవనంలోని స్టాల్స్

వేతనాలు చెల్లించాలి పారిశుధ్య కార్మికుల నిరసన

- 19 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి - కమిషనర్ హామీతో ఆందోళన విరమణ


సీసీసీ కార్నర్ వద్ద పారిశుధ్య కార్మికుల నిరసన, కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ సతీష్

నస్పూర్, జూలై 9: నస్పూర్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు మంగళవారం ఆందోళనకు దిగారు. వేతనాల చెల్లింపులో జాప్యం, ఈఎస్ఐ, పీఎఫ్‌లను ఖాతాల్లో జమ చేయాలని, అకారణంగా తొలగించిన 19 మంది కార్మికులను తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించారు. పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు సీసీసీ కార్నర్ వద్ద సమావేశమై అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో 130 మంది కాంట్రాక్టు కార్మికులతోపాటు 86 మంది పట్టణ ప్రగతి కార్మికులు పని చేస్తున్నారు. వీరికి వేతనాల రూపంలో దాదాపు రూ.31 లక్షల వరకు ప్రతీ నెల ఖర్చవుతోంది. మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు సరిపడ లేకపోవడంతో వేతనాల చెల్లింపులో ఆలస్యమవుతోంది.

మూడు నెలల వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకు దిగినట్లు కార్మికులు తెలిపారు. వేతనాలు అడిగితే అకారణంగా 19 మందిని తొలగించారని ఆరోపించారు. రెండేళ్ళకు పైగా పని చేస్తున్న కార్మికులను ఎలా తొలగిస్తారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. తమ స్థానంలో ఇతరులను నియమించి వారి నుంచి డబ్బు వసూలు చేయాలనే ఆలోచనలో కొందరు కుట్రలు పన్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ కార్మికులకు నచ్చజెప్పారు. తాళ్లపల్లి జీపీ కార్యాలయంలో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. వేతనాలు చెల్లిస్తానని, ఈఎస్ఐ, పీఎఫ్ సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ హామీఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కార్మికులు ఆందోళన విరమించి విధుల్లోకి వెళ్లారు.

కార్మికుల సమస్య పరిష్కరిస్తాం
చిట్యాల సతీష్, కమిషనర్

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా. సింగరేణి నుంచి పన్నుల రూపంలో రూ.2.50 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉన్నది. వాటిని తెప్పించి కార్మికుల బకాయిలు చెల్లిస్తాం. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయడం మూలంగానే 19 మంది కార్మికులను విధుల నుంచి తప్పించాం. మళ్లీ వారిని తీసుకునే విషయంపై ఇంకా నిర్ణయానికి రాలేదు.

ముఖ్యమంత్రిని కలిసిన జనక్‌ప్రసాద్



మందమర్రి టౌన్, జూలై 9: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. రాష్ట్రంలో ఆయా పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి కోరినట్లు తెలిపారు.

ఆస్నాద గ్రామ రైతుల నిరసన


నిరసన తెలుపుతున్న రైతులు

చెన్నూరు, జూలై 9: మండలంలోని ఆస్నాద గ్రామంలో రైతులకు, అటవీ శాఖ అధికారులకు వాగ్వాదం చోటు చేసుకుంది. 15 రోజులుగా ఫారెస్టు అధికారులు అటవీ శాఖ భూములంటూ రైతులు సాగు చేయకుండ అడ్డుకుంటున్నారు. మంగళవారం పంట పొలాల వద్ద రైతులు టెంటు వేసి నిరసన చేపట్టారు. రైతులు మాట్లాడుతూ 60 ఏండ్లుగా 582, 790 సర్వేనంబర్లలో భూములను సాగు చేసుకుంటున్నామని, పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నాయన్నారు. ఫారెస్టు అధికారులు భూములు అటవీశాఖకు చెందినవని అనడం సరైంది కాదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

ఏజీపీకి సన్మానం


ఏజీపీని సన్మానిస్తున్న జడ్జి, న్యాయవాదులు

లక్షెట్టిపేటరూరల్, జూలై 9: లక్షెట్టిపేట పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజీపీ సత్యంను మంగళవారం జూనియర్ సివిల్ జడ్జి సల్లూరి సంపత్ న్యాయవాదులు సన్మానించారు. జడ్జి మాట్లాడుతూ పేదలకు న్యాయం అందిండానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, సెక్రటరీ నేరెళ్ల రాజేశ్వర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఏజీపీ పద్మ, న్యాయవాదులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలి


సబ్‌సెంటర్‌లో విచారణ చేపడుతున్న అధికారులు

నెన్నెల, జూలై 9: గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ బుక్కా వెంకటేశ్వర్ అన్నారు. వైద్య సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకావడం లేద ని కోనంపేట గ్రామస్థులు హెల్త్ సబ్ సెంటర్‌కు తాళం వేసిన విషయం తెలిసిందే. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు గ్రామాన్ని సందర్శించారు. మందులు, సిబ్బందిని గురించి తెలుసుకు న్నారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బందికి అధికారులు మెమోలు జారీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ ఉన్నారు.

శాసనసభ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, జూలై 9: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మంగళవారం వికారాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సమేతంగా కలిశారు. స్పీకర్‌తో చాలా కాలంగా స్నేహం ఉందని, కుటుంబ సమేతంగా కలిసేందుకు వెళ్లానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మాకు న్యాయం చేయండి
పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు


న్యాయం చేయాలని కోరుతున్న దంపతులు

వేమనపల్లి, జూలై 9: వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిన కొడుకు తల్లిదండ్రులను వేధించడంతో న్యాయం చేయాలని వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ శ్యామ్ పటేల్ సోమవారం సాయంత్రం విచారణ చేపట్టారు. బుయ్యారం గ్రామానికి చెందిన బైరి లస్మాగౌడ్, మల్లక్క దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుళ్లు. లస్మాగౌడ్‌కు ఐదెకరాల భూమి ఉండగా పెద్ద కుమారుడు వెంకాగౌడ్ తమను మోసగించి అక్రమంగా మూడెకరాలను పట్టా చేయించుకున్నాడని దంపతులు తెలిపారు. తాము నిర్మించుకున్న ఇంటిని ఆక్ర మించుకుని మమ్ములను రోడ్డుమీద పడేశాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటికి తాళం వేయడంతో పక్కన ఉన్న షెడ్డులో ఉంటున్నామన్నారు. భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా ఇద్దామనుకుంటే ఒక్కడే అన్యాయంగా పట్టా చేసుకుని చిన్న కుమారున్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విలపించారు. తమను చంపుతామని గొడ్డలితో బెదిరిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి కొడుకును కన్నందుకు సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. కుమారుడు వెంకా గౌడ్‌తో ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని నీల్వాయి ఎస్ఐకి విన్నవించారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో
ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

నస్పూర్, జూలై 9: సీతారాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి యాదయ్య తనిఖీ చేశారు. సమయపాలన పాటించని ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సీతారాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు మంగళవారం ఉదయం 9.30 గంటల సమయంలో ప్రార్థనకు ముందుగా డీఈవో వచ్చారు. పాఠశాలలో ఎనిమిది మంది ఉపాధ్యాయులు పని చేస్తుండగా 87 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రార్థన సమయంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, మరో ఉపాధ్యాయురాలు ఉన్నారు. ప్రార్థన జరుగుతున్న సమయంలోనే ఉపాధ్యాయులు ఒక్కొక్కరూ వచ్చారు. ప్రార్థన ముగిసే సమయానికి (9.45 గంటల) ఆరుగురు ఉపాధ్యాయులు చేరుకున్నారు. అనంతరం డీఈవో పదో తరగతి విద్యార్థులను పుస్తకాలు, యూనిఫాంల గురించి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రైమరీ స్కూల్‌ను తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో సమయపాలన పాటించని ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఈవో యాదయ్య తెలిపారు.

ఆటో యూనియన్ జిల్లా కార్యవర్గం


తూముల నరేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

మంచిర్యాల అర్బన్, జూలై 8: ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా తూముల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. మంగళవారం పట్టణంలో జిల్లా ఆటో యూనియన్ సర్వసభ్య సమావేశం జరుగగా మండలాల అధ్యక్షులు హాజరై జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు తూముల నరేష్ మంచిర్యాల పట్టణ యూనియన్‌ను ప్రకటించారు. పట్టణ అధ్యక్షుడిగా అంకతి సత్తయ్య, ఉపాధ్యక్షులుగా కొక్కుల చంద్రయ్య, పెద్దరాజు, మహేష్‌లను ప్రకటించారు. పట్టణ కమిటీలో మిగితా సభ్యుల పేర్లను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం


సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథ్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 9: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, స్థానిక ఎమ్మెల్యేకు మంత్రి పదవిపై ఉన్న ధ్యాస ప్రజల సమస్యలు పరిష్కరించడంలో లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన అసెంబ్లీ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు అన్ని ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను గాలికి వదిలేసి మంత్రి పదవి కోసం హైద్రాబాద్, ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడన్నారు. గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ అందించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, వర్షాకాలంలో పారిశుధ్య నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎమ్మెల్యే నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గోమాస శ్రీనివాస్, గోనె శ్యాంసుందర్‌రావు, రజనీష్‌జైన్, వెంకటేశ్వర్‌గౌడ్, పురుషోత్తం, మున్నా రాజాసిసోడియా, మల్లికార్జున్, శ్రీదేవి, కృష్ణ, ప్రభాకర్, వెంకటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

చెన్నూరు, జూలై 9: పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ జోడు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కూలర్లు, టైర్లు, పూలకుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయాలన్నారు. వార్డు ఆఫీసర్ సమ్మయ్య, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా కార్యకర్త లక్ష్మీ, ఉమాదేవి, ఆర్‌పీ హేమలత, మున్సిపల్,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం

మంచిర్యాల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గడిచిన 24 గంటల్లో 4.8 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. జన్నారం మండలంలో గరిష్టంగా 20.4 మిల్లీమీటర్ల వర్షం కురవగా, వేమనపల్లిలో 10.1 మిల్లీమీటర్లు, కాసిపేటలో 9.5, లక్షెట్టిపేటలో 8.4, చెన్నూరులో 6.4, కన్నెపల్లిలో 6.3, హాజీపూర్‌లో 5.8, భీమినిలో 4.9, దండేపల్లిలో 4.2, కోటపల్లిలో 2.6, నెన్నెలలో 2.1, తాండూరులో 2.0, బెల్లంపల్లిలో 1.3, జైపూర్, భీమారం మండలాల్లో 0.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

చెన్నూరులో..

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో మంగళవారం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పట్టణంలోని బేతాళివాడలో పెండ్యాల లింగయ్యకు చెందిన చింత చెట్టుపై పిడుగు పడడంతో చెట్టు ధ్వంసమైంది. దాని పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో రూ. 50 వేల నష్టం వాటిల్లినట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

రెయిన్‌కోట్లు అందజేత

జన్నారం, జూలై 9: పొనకల్ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి మంగళవారం ఈవో రాహుల్ రెయిన్ కోట్లను అందజేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా పారిశుధ్య పనులు నిర్వహించేందుకు పంపిణీ చేశామన్నారు.